నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES



కోటపల్లి : పారుపల్లి మండలం ఏర్పాటు చేయడంపై సిర్సా గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు



చెన్నూర్ పట్టణం





బేల్‌తరోడ గ్రామం



మాలేగాం గ్రామ పంచాయతీ



అస్నాద్ గ్రామపంచాయతీ కార్యాలయం



పార్‌పల్లి గ్రామం

- తాజాగా ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసిన ప్రభుత్వం
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- ప్రజలకు తగ్గనున్న దూరభారం, వ్యయం
- పటాకులు కాల్చి.. స్వీట్లు పంచుకొని సంబురాలు
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

# చిరకాల స్వప్నం సాకారం

.. మధ్యపేజీలో

**రెవెన్యూ డివిజన్ :** చెన్నూర్

**మండలాలు :** అస్నాద్ (మంచిర్యాల), పారుపల్లి (మంచిర్యాల), బేల్‌తరోడ(నిర్మల్), మాలేగావ్ (నిర్మల్)

## రెవెన్యూ డివిజన్‌తోపాటు నాలుగు మండలాల ఏర్పాటు

**ఉమ్మడి ఆదిలాబాద్** జిల్లావాసుల చిరకాల స్వప్నం నెరవేరింది. మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని.. కోటపల్లిలోని పారుపల్లి, చెన్నూర్ మండలంలోని అస్నాద్.. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని మాలేగావ్, తానూర్ మండలంలోని బేల్‌తరోడలను మండలాలుగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా ఏండ్లుగా ఉంది. స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు.. గత ఎన్నికల్లో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మండలాల హామీని నిలబెట్టుకున్నారు. మంగళవారం మాలేగావ్, బేల్‌తరోడలను.. బుధవారం చెన్నూర్‌ను రెవెన్యూ డివిజన్, అస్నాద్, పారుపల్లిలను మండలాలుగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఫలితంగా ప్రజలకు దూరభారంతోపాటు వ్యయం కూడా తగ్గనుంది. ఈ మేరకు స్థానిక నాయకులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

*- చెన్నూర్/కోటపల్లి, అక్టోబర్ 5*

# 16న లాభాల వాటా

- దసరాకు వారం ముందే రూ. 711.18 కోట్ల బోనస్
- ఒక్కో కార్మికుడికి సగటున రూ. 1.53 లక్షలు
- సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 32 శాతం చెల్లింపులు
- సీఎండీ శ్రీధర్

..7లో





**సింగరేణి చరిత్రలోనే** అత్యధికంగా ప్రకటించిన లాభాల వాటాను ఈ నెల 16న చెల్లించనున్నట్లు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.2222.46 కోట్ల లాభాలను ఆర్జించగా, ఇందులో రూ.711.18 కోట్ల(32 శాతం)ను దసరా పండుగకు వారం ముందే కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఒక్కో కార్మికుడికి సగటున రూ. 1.53 లక్షల వరకు అందనున్నట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఆదరించాలి

- సర్కారు పథకాలు ఇంటింటికీ చేరాలి
- దొంగ దీక్షలు చేసినోళ్లను నమ్మి మోసపోవద్దు
- ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ చీరెలు, క్రీడా కిట్ల పంపిణీ

.. వివరాలు 8లో



చెన్నూర్ రూరల్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ చీరను అందిస్తున్న విప్ బాల్క సుమన్, తెలంగాణ క్రీడాప్రాధికారిక చైర్మన్ ఆంజనేయ గౌడ్

# నేటి నుంచి సీఎం కేసీఆర్ అల్పాహారం

**మంచిర్యాల జిల్లాలోని** ప్రభుత్వ పాఠశాలల్లో నేటి (6వ తేదీ) నుంచి సీఎం కేసీఆర్ అల్పాహారం పథకం ప్రారంభంకానున్నది. గర్మిళ్ల ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే దివాకర్‌రావు, మందమర్రి ఫిల్టర్‌బెడ్‌లోని ఎంపీపీఎస్‌లో విప్ బాల్క సుమన్, బెల్లంపల్లిలోని ఇంక్లైన్-2లోని ఎంపీపీఎస్‌లో ఎమ్మెల్యే చిన్నయ్య 'సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్'కు అధికారికంగా శ్రీకారం చుడుతారని డీఈవో యాదయ్య తెలిపారు.

*- మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 5*